# కర్నూలు | నంద్యాల వార్త

2 సెప్టెంబర్ , 2023 శనివారం పేజీలు 4


రాష్ట్ర గవర్నర్‌కు..

## వీడ్కోలు పలికిన ప్రజాప్రతినిధులు



**కర్నూలు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొని శుక్రవారం ఉదయం కర్నూలు పోలీసు అతిథి గృహం చేరుకొని కొంత సమయం విశ్రాంతి తీసుకొని మధ్యాహ్నం 02-00 గంటలకు కర్నూలు నుండి బయలుదేరి 02-30 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం సాయంకాలం 3-00 గంటలకు ఫ్లైట్ లో బెంగళూరు బయలుదేరి వెళ్లారు.. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎం.ఎల్.సి ఇషాక్ భాష, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూల్ ఆర్డీవో హరి ప్రసాద్, విమానాశ్రయ డైరెక్టర్ విద్యాసాగర్, ఓర్వకల్ తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

**: జిల్లా ఇంఛార్జి కలెక్టర్**



**కర్నూలు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 15వ తేది నాటికి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంఛార్జి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ కి సంబంధించి ఆదోని, కోసిగి, ఆలూరు, తుగ్గలి, వెల్దుర్తి మండలాల్లో చాలా తక్కువ పురోగతి సాధించారని, నిర్దేశించిన పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆదోని ప్రాంతంలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ లు అగ్రికల్చర్ అధికారులకు సరైన సహకారం అందించడం లేదనే ఫిర్యాదులు నా దృష్టికి వచ్చాయని, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్‌లు అగ్రికల్చర్ అధికారులతో సమన్వయము చేసుకొని ఈ క్రాప్ బుకింగ్ లో పురోగతి తీసుకొని రావాలని తహశీల్దార్లు అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పిఎం కిసాన్‌కి సంబంధించి అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని, ఎక్కడ కూడా తప్పిదాలు జరగకుండా చూడాలన్నారు. అదే విధంగా రైతుల ఖాతా నెంబర్లకు ఆధార్ సీడింగ్ చేయించుకోని వారికి ఆధార్ సీడింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అబాడీ సర్వేకి సంబంధించి 67 గ్రామాలకు గాను 58 గ్రామాలలో సర్వే పూర్తి చేసి నోటిఫికేషన్ 13 ఇవ్వడం జరిగిందని మిగిలిన 9 గ్రామాల్లో జరుగుతున్న గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ పనులు సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఓఆర్డిల ను ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. జగనన్న కి చెబుదాం కి సంబంధించి రెవెన్యూ కి సంబంధించి సరైన రీతిలో ఎండార్స్మెంట్ లు ఇచ్చి అర్జీదారుల సంతృప్తి శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి లో తహసీల్దార్, ఎంపిడిఓ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయమని కమిటీని ఏర్పాటు చేసి, వారంలో ఒక రోజు పరిష్కారం చేసిన భూతగాదాలు తదితర సమస్యల వివరాలను మినిట్స్ రూపంలో పంపాలన్నారు. సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ రెడ్డి, రమణకాంత్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షానికి.. సిగ్గు ఉందా..!



**రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూస్తూనే ప్రతిపక్షం పాదయాత్ర,సెల్ఫీ ఛాలెంజ్‌లంటూ అబద్దాలు మాట్లాడానికి సిగ్గు ఉందా అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆధునీకరించిన ఆర్టీసీ బస్టాండ్‌ను ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు,నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబో తుల పాపిరెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభిం చారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బేతంచెర్ల మీదుగా రోజుకు 400ల బస్సు సర్వీసులు నడుస్తా యని 4500 మంది ప్రయాణీకులు వివిధ ప్రాంతాలకు వెళ్లి రావడం జరుగుతుందన్నారు.**

**బేతంచెర్ల,సెప్టెంబర్, ప్రభాతవార్త:** ఇలాంటి రద్దీ అయిన బస్టాండ్ కేవలం రెండు ప్లాట్‌ఫామ్‌లతోనే ఉండడంతో రూ.1.80 కోట్లతో 6 ప్లాట్‌ఫామ్‌లుగా ఆధునీ కరించడం ప్రయాణీకులకు తగిన మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగింద న్నారు. ఇక నియోజక వర్గంలో ప్రతిపక్ష నాయకులు పాదయాత్రలు, బస్సు యాత్ర, సెల్ఫీ ఛాలెంజ్‌లంటూ పచ్చి అబద్దాలు చెబుతూ ప్రజల వద్దకు వస్తున్నారని వాటిని నమ్మవద్దని హితవు పలికారు. రూ.40కోట్లతో బీసీ బాలురల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్,ఆ పక్కనే ఐటీఐ కళాశాల,ఎంఎస్ఎంఈలతోపాటు సీహెచ్ సీ శేషారెడ్డి వైద్యశాల ఎక్కడా లేని విధంగా 340-బి నేషనల్ హైవే,ప్రతి పట్టణానికి డబుల్ రోడ్డు వేయడం నిజం కాదా ఇది అభివృద్ధి కాదా అని ప్రతి పక్షాలను ప్రశ్నించారు.



## జగన్‌తోనే రైతులకు మేలు..!

**- మంత్రి చేతుల మీదుగా మార్కెట్ ప్రారంభం**

**ఆస్పరి,సెప్టెంబరు 1,ప్రభాతవార్త** రాష్ట్రంలో రైతులకు మేలు జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, కూరగాయల మార్కెట్ నూతన కాంట్రాక్టర్ బొల్లూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్‌ను మంత్రి జయరాం,దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలు వినాయకుడి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మార్కెట్‌కు రైతులు తీసుకొచ్చిన క్యాబేజీ, పచ్చిమిరప కాయలు, చోలేకాయలు,వంకాయలు,బీట్‌రూట్, టమోటా తదితర కూరగాయల దిగుబడులను పరిశీలించి రైతులను పంటల ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులు కూడా కూరగాయల సాగుపై మక్కువ చూపుతున్నారని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా పంటలు పండిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూరగాయలు సాగు చేసేందుకు రాయితీలు ఇవ్వడంతో అన్ని వర్గాల రైతులు ప్రత్యేకంగా దృష్టి సారించార న్నారు. నాణ్యమైన దిగుబడులకు మార్కెట్‌లో ధర తప్పనిసరిగా లభిస్తుందని రైతులు కూడా ఆ దిశగా మంచి దిగుబడులను మార్కెట్‌కు తీసుకొస్తే గిట్టుబాటు ధర వస్తుందన్నారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాంభీమ్‌నాయుడు,మూలింటి శేఖర్, రంగన్న,ఉప సర్పంచ్ నరసప్ప, గోవిందు, వ్యాపారస్తులు భాస్కర్,రమేష్,సలీం,బిల్లేకల్లు శీను, సోమశేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## భస్మాసుర పాలనలో.. అల్లాడిపోతున్న ప్రజలు..!

**- టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**



**ఆదోని,సెప్టెంబరు 1, ప్రభాతవార్త** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు భస్మాసుర పాలనలో అల్లాడిపోతున్నారని టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని గణేకల్ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు టిడిపి అంటేనే సంక్షేమం,ప్రగతి పార్టీ చిహ్నమైన సైకిల్ రెండుచక్రాల్లో ఒకటి సంక్షేమం,మరొకటి అభివృద్ధి అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు పాతాళానికి పడిపోయాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక,మహిళా సాధికారత,భద్రత అటకెక్కిందన్నారు. పెట్టుబడుల ఊసే లేదన్నారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యమయ్యాయని మండిపడ్డారు. శుక్రవారం నుండి 45రోజుల పాటు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు టిడిపితో కలిసి అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రంగస్వామినాయుడు, బుద్దారెడ్డి, అరెకల్ రామకృష్ణ, అయ్యన్న, మాభాష, బాబునాయుడు,అశ్వత్‌రెడ్డి, గణేకల్ గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూతబడ్డ వ్యవసాయశాఖ కార్యాలయం

**- వ్యవసాయశాఖ సిబ్బంది ఎక్కడ?**



**చాగలమర్రి,సెప్టెంబర్, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని రాఘవేంద్ర పాఠశాల సమీపంలో ఉన్న మండల వ్యవసాయశాఖ కార్యాలయం ఎప్పుడు చూసినా తాళంవేసి కనిపిస్తుంది. మండల వ్యవసాయశాఖ అధికారి,సిబ్బంది ఎప్పుడు చూసినా కనిపించకపోగా కార్యాలయం మూసివేసి కనిపిస్తుంది.రైతులు కార్యాలయానికి ఎప్పుడు వెళ్లినా కూడా కార్యాలయానికి తాళం వేసే ఉంటుందని పలు గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల వ్యవసాయశాఖ అధికారులు మాత్రం నామమాత్రంగా ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీలు చేయడంలో నిమగ్నమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు,సూచనలు ఇవ్వడంలేదని పలు గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని రైతులు కోరుతున్నారు. మండల కేంద్రంలో ప్రధాన వ్యవసాయ కార్యాలయం మెయిన్ బజారులో లేకుండా ఎక్కడో సందులో ఏర్పాటు చేసుకోవడం కొసమెరుపు.

## శ్రీమఠంలో ఘనంగా.. మధ్యారాధన వేడుకలు..!

- బృందావనానికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ
- సాదరంగా ఆహ్వానించిన పీఠాధిపతి
- బృందావనానికి విశేష అభిషేకం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**మంత్రాలయం,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత్సవాలు శ్రీమఠంలో వైభవంగా జరుగుతున్నాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మధ్యారాధన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువ జామునుండే సుప్రభాతసేవ,నిర్మల విసర్జనసేవ, రాయర పాదపూజ. అష్టోదకం, కనకాభిషేకం, విశేష పంచామృతాభిషేకం, పల్లకిసేవ, ఊంజల్‌సేవ, మూల రాముల పూజలు చేశారు.మధ్యారాధనలో భాగంగా టిటిడి జెఈఓ వీరబ్రహ్మేంద్ర ఆధ్వర్యంలో టిటిడి పట్టువస్త్రాలను తీసుకొచ్చారు.స్వయంగా పీఠాధిపతి వీరికి ఘనస్వాగతం పలికారు.పట్టువస్త్రాలకు ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి బృందావనానికి అలంకరించారు.అదేవిధంగా శ్రీమఠం ప్రాకారంలో స్వామివారిని చెక్క,వెండి,స్వర్ణ రథాలపై ఉంచి అశేష భక్తులమధ్య ఊరేగించారు. ప్రవచనాలలో భాగంగా ప్రవచన మంటపంలో మంత్రాలయం పట్టణానికి చెందిన వాదిరాజాచార్ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీ రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత్సవాలలో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చెన్నై పట్టణానికి చెందిన శోభన స్వామి నాథన్ గ్రూప్ వారు చేసిన పంచవీణ సంగీత కచేరి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే బెంగళూరు పట్టణానికి చెందిన విద్వాన్ రాయచూరు శేషగిరి దాస్ చేసిన దాసవాణి కార్యక్రమం భక్తులను ఎంతగానో అలరించింది. కళబురిగి పట్టణానికి చెందిన ఓంకార్ నృత్య సాధన వారు చేసిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. డిఎస్‌పి సీతారామయ్య,సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియచార్,ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.








## కోడికత్తి - బాబాయ్ హత్య జగన్ పదవికోసం అడిన నాటకాలే



**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** 2019 ఎన్నికలకు ముందు అధికార దాహంతో వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అసక్తికరమైన కోడికత్తి, బాబాయ్ హత్య నాటకాన్ని ప్రదర్శించి, ఆ నాటకానికి సంబంధించిన నిందలను మాత్రం చంద్రబాబుపై వేసి ఎన్నికల్లో లబ్ది పొందారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. ఈనాటకాన్ని తన పార్టీకి చెందిన బొత్స సత్యనారాయణ బంధువు శ్రీనివాసరావు ద్వారా కోడికత్తి నాటకాన్ని మొదలు పెట్టించారన్నారు. అందుకే ఈరోజు చంద్రబాబు నాయుడు ఎక్కడికి వెళ్లినా ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానిస్తు వారికి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేస్తున్నారని ఎన్నికల కోసం ఎదురుచుస్తున్నారని పేర్కొన్నారు. ఆచరణ కానీ హామిలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పి 2024 ఎన్నికల్లో టిడిపి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ యుతులు నంద్యాల నాగేంద్రుడు, తిరుపాల్ బాబు, కురువ యల్లప్ప, జయన్నలు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి




**వెలు ్ద్రి, సెప్టెంబర్1, ప్రభాతవార్త :** ఏపి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను శుక్రవారం కర్నూలు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మర్యాద పూర్వకంగా కలిశారు. గవర్నర్‌కు ఎమ్మెల్యే శ్రీదేవి పుష్పగుచ్ఛం అందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కర్నూలు జిల్లాలోని మంత్రాలయం పర్యటనకు వచ్చిన గవర్నర్‌ను కలవడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. అదేవిధంగా అక్కడే ఉన్న జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్‌తో ఎమ్మెల్యే కాసేపు మాట్లాడారు.

## ప్రభుత్వ వైద్యశాలను మరింత అభివృద్ధి చేస్తాను



**కర్నూలు అర్బన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మినిస్ట్రియల్ స్టాఫ్ మరియు అసుపత్రి సిబ్బంది యొక్క సమయపాలన (ఎఫ్‌ఆర్‌ఎస్) ఇతర వాటిపై సెక్షన్ వారిగా వారియొక్క పనితీరు మరియు మినిస్ట్రియల్ స్టాఫ్‌లకు సబంధించిన సెక్షన్స్ వారు ఏవరెవరు ఏపని చేస్తున్నారు వారి పనితీరు గురించి అరాతీశారు. ఆసుపత్రిలో ఫోర్తుక్లాస్ ఎంప్లాయిసు గురించి అరాతీశారు. వారితీరును పరిశీలించి వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఫోర్తుక్లాస్ ఎంప్లాయిస్, డ్రస్‌కోడ్, ఐడికార్డు, ఎఫ్‌ఆర్‌ఎస్, సమయపాలనలో ఉండి విధులు నిర్వహించాలని తెలియజేశారు. లేనియెడల వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఆర్‌టి మెడికల్ అండ్ రికార్డు సెక్షన్ పెషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తద్వారా రిపోర్టులు, డెత్ మరియు (డేటాబర్తు) డేటాబర్తు సర్టిఫికెట్లను పంపిణి చేయాలని సిబ్బందిని అదేశించారు. అసుపత్రి మినిస్ట్రియల్ స్టాఫ్ సీట్ల మార్పు, ఇతర వాటిపై సమీక్ష నిర్వహించిన అనంతరం మిని స్ట్రియల్ స్టాఫ్ సీట్లమార్పుచేస్తు అసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి ప్రజలకు, పెషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువస్తానని అసుప త్రిని మరింత అభివృద్ధి చేస్తానని అసుపత్రి సూపరింటెండెంట్ డా.వి వెంకట రంగారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ వెంకటేశ్వరరావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఒ డా.హేమనళిని, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, అసుపత్రి ఏడి రమేష్‌బాబు, కుమార స్వామి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూసెన్స్‌కేసులో 15 రోజులు జైలుశిక్ష



**నంద్యాల క్రైం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఎన్‌జిఓ కాలనీలో రోడ్ రోమియోలు ఇద్దరు వ్యక్తులు మహిళలను కించ పరుస్తు అసభ్యకరంగా సైగలు చేస్తు పోలీసులకు పట్టుబడ్డారు. గస్తీ నిర్వహిస్తున్న టూటౌన్ సిఐ ప్రభాకర్ రెడ్డి అదు పులోకి తీసుకొని కోర్టుకు హాజరుపరచగా ముద్దాయిలు శివకృష్ణ, బోగిని నాగరాజులను కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రాంభూపాల్‌రెడ్డి ఒక్కొక్కరికి 15 రోజుల జైలు శిక్షకు అదేశించారు. అలాగే షెక్ మస్తాన్ వలి ఆత్మకూరు బస్టాండ్ షెక్ మాబాష ఆత్మకూరు బస్టాండ్ అను ఇద్దరిని నాలుగు రోజుల పాటు జైలు శిక్షకు జడ్జీ అదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడు తూ ఏవరైనా మహిళలను కించపరుస్తు అసభ్యకరంగా మాట్లా డినా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎప్పీ హెచ్చరించారు.

**నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు:** జిల్లా ఎస్పీ అదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు పర్యవేక్షణలో జిల్లా టాస్క్‌ఫోర్స్ టీమ్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన నంద్యాల జిల్లా బనగానపల్లెమండలం గద్దెమేకలపల్లె ప్రాంతాల్లో నాటుసారాయి బట్టీలు ఉన్నాయన్న సమాచారం మేరకు దాడులు చేసితయారీకి ఉపయోగిం చిన డ్రమ్ములను దగ్ధం చేశారు. 3,200 బెల్లం ఊటను పారవేశారు. నిందితులు పరార్ అయ్యారని పోలీసులు తెలిపారు.

## ప్రతికుటుంబం సంతోషంగా ఉండడమే వైసీపీ లక్ష్యం : ఎమ్మెల్యే

**నంద్యాల క్రైం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ప్రతి కుటుంబం సంతోషంగా ఉండడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శంఖుస్థాపనలకే పరిమితం అయిందని వైసీసీ ప్రభుత్వంలో వైయస్ జగన్‌రెడ్డి నేతృత్వంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం 30 వార్డులో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్నారు. ఆ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి, ఇంచార్జ్ రామచంద్రుడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే ఆ వార్డు ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి సంక్షేమ పథకం ఇంటివద్దకే ధరిచేరిందన్నారు. ప్రతినెల టెన్షన్‌గా పింఛన్లు ప్రతినెల 1వ తేదిన అందిచడం జరుగుతుందని తెలిపారు. ప్రజా అవసరాలను తీర్చేందుకే ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, వైసీపీ నాయకులు రామకృష్ణ, కృష్ణారెడ్డి, తులసి, దివాకర్, రవి, శంకర్, లోకేష్, మధు, రాజేష్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, భాస్కర్‌రెడ్డి, కిరణ్, దండే సుధాకర్, అధికారులు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.



## రైతులను నట్టేముంచిన జగన్



**గోనెగండ్ల సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** సీఎం జగన్ రైతుల వ్యతిరేకి అని నేడు రాష్ట్రంలో నెలకొన్న కరువు ఛాయలకు జగన్ అనుసరించిన విధానమే నని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ లో నేడు కరువు తాండవిస్తుందని దీనికి కారణం సీఎం విధానంమేన న్నారు. సీమలో ఉన్న ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించక పోవడం కారణంగా ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టు ఆయకట్టు భూమిలో నీరు లేక సాగు చేసిన పంటలు ఎండిపోయాయని ఆవేధన వ్యక్తం చేశారు .ప్రస్తుతం ఎల్ఎల్‌సీ నీరుకుండా ఈ ప్రాంతానికి సక్రమంగా విడుదల కావడం లేదన్నారు. ఇక జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుల సమస్యలు పట్టించుకోక పోవడంతో వారు ఉన్న లేనట్టేనని తెలిపారు. శ్రీశైలంలో నీరు లేదని అన్నారు. అలాగే జూరాల, సుంకేసుల, హంద్రీనీవా, మచ్చుమర్రి, పోతిరెడ్డి పాడు, మల్యాల నిరుపయోగంగా మారిపోయని తెలిపారు. ప్రాజెక్టు నిర్మించి ఉంటే నేడు రైతులకు ఇంత కరువు వచ్చేది కాదని ఆయన వివరించారు. జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రాజెక్టు గురించి కాకుండా ఇసుక అక్రమ రవాణామీద శ్రద్ద ఎక్కువగా ఉందని అన్నారు. వైసీపీ నాయకులను రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రైతులపై కపట ప్రేమ వలబోస్తు ప్రజలను, రైతులకు మోసం చేస్తున్నాడని అన్నారు. తెలుగుదేశం చంద్రబాబు పాలన కోసం ఏపీ ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు ఆర్‌డీఎస్, గుండ్రేవుల, వేదవతి, ప్రాజెక్టులను పూర్తి చేసి ఎల్లెల్సీ అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ఏర్పాటు చేసి తమ నిజాయితిని, రైతులపై టీడీపీకి ఉన్న ప్రేమ ను నిరుపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, జిల్లా టీడీపీ కార్యదర్శి ప్రభాకర్‌నాయుడు, పరమేశ్వరరెడ్డి, సర్పంచ్ భాషా, దరగల మాబు, కౌలుట్లయ్యనాయుడు, చెన్నలరాయుడు, లక్ష్మన్న, రంగూల్‌బాషా, గంజహాళ్లి పెద్ద లక్ష్మన్న పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నంద్యాల జిల్లా పర్యటన ఖరారు



**నంద్యాల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లా పర్యటన ఖరారు చేస్తు టిడిపి నాయకులు పేర్కొన్నారు. బాబు ష్యూరిటి...భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఇందులో భాగంగా రాయలసీమ జిల్లాల్లో 5 రోజుల పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది. ఈనెల 5న అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, 6న కల్యాణ్‌దుర్గం, 7న గుంతకల్లులో పర్యటించి నంద్యాలకు రాత్రికి చేరుకుంటారు. 8న నంద్యాల జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు 9న శ్రీశైలం నియోజవర్గంలో పర యటిస్తారు. కర్నూలు జిల్లాలో ఇంకా పర్యటన షెడ్యూల్ ఖరారు కాలేదని తెలిపారు.

## టీడీపీని వీడి వైసీపీలో చేరిక



**బనగానపల్లె, సెప్టెంబర్, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన 11 కుటుంబాలు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో శుక్రవారం చేరారు. పార్టీలో చేరిన వారిలో గడ్డం బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, బాలు, మద్దిలేటి, ఆదినారాయణ, రాముడు, నాగయ్య, రామచంద్రుడు, రామసుబ్బయ్యలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సైతం వైఎస్సార్‌సీపీలోకి వలసలుగా వస్తున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగానే నేడు కలుగొట్ల గ్రామానికి చెందిన 11 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగిందని వీరందరికి వైసీపీలో తగిన గుర్తింపు ఇస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కలుగొట్ల గ్రామ వైసీపీ నాయకులు మాచిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి సత్తార్, మాజీ సర్పంచ్ నారాయణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా కింద రూ.7.14 కోట్లు జమ



**నంద్యాల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులు దేవాదాయభూములు సాగుచేసుకునే రైతులకు ఐదవ ఏడాది మొదటి విడతగా జిల్లాలోని వైయస్ఆర్ రైతుభరోసా కింద అర్హులైన 9,521 మందికి రూ.7.14 కోట్లు జమ, పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్‌ఫుట్ సబ్సిడి కింద అర్హులైన 805 మందికి రూ.1.26 కోట్లు జమచేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో వర్చువల్ ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జమచేసిన నిధులపై కాన్ఫరెన్స్ తిలకించారు. కలెక్టరుతో పాటు వ్యవసాయ సలహామండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మైనార్టీ సంక్షేమప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయ మనోహారి, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జడ్పీటిసి గోకుల్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసాతో పాటు జూన్‌మాసంలో 7,8 తేదిల్లో కురిసిన భారీ వర్షానికి 500 హెక్టార్ల పంట నష్టపోయిన 805 మంది రైతులకు సబ్సిడి కింద రూ.1.26 కోట్లు జమచేశారు. జిల్లాలో 20 వేల మంది కౌలు రైతులకు పిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. రైతుల కష్టాలు తీర్చాలన్న సదుద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుభరోసా కింద రైతులకు ఆర్థిక లబ్దిని చేకూరుస్తున్నారన్నారు. గతంలో లోన్ తీసుకుంటే తప్పా భీమా ప్రిమియం వర్తించేది కాదని ప్రభుత్వమే రైతు భీమాను చెల్లింస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ రైతు నాయకులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో పాతికేళ్లు వెనకపడ్డ ఏపీ : మాజీ ఎమ్మెలే బీవీ

**గోనెగండ్ల సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** జగన్ పాలనలో ఏపీ అభివృద్ధిలో పాతికేళ్లు వెకనపడిందని మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండల పరిధిలోని పుట్టపాశం గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమంలో బాగంగా ఆయన పర్యటించారు. పుట్టపాశం గ్రామంలో రాత్రి భస చేశారు. ప్రజలతో సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజి, తాగునీటి సమస్య ఉందని గ్రామస్థులు బీవీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను టీడీపీ పరిష్కరిస్తుందని వారికి హమీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను గ్రామంలో ఎగురవేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు చేసే అభివృద్ధి పనులను గురించి వివరించారు. గ్రామ ప్రధాన



కూడళ్లలో ప్రజల నుద్దేశించి బీవీ ప్రసంగిస్తూ సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్దిలో దేశంలోని అన్ని రాష్ట్రల కంటే వెనక పడి పోయిందని తెలిపారు. రాష్ట్రంకు కొత్తగా పరిశ్రమలు రాక పోగ ఉన్న పరిశ్రమలు కూడా తెలంగాణ, తమిళనాడు, తరలిపోయా యిని అన్నారు. రాష్ట్రంలో పాలన ఉన్నదా లేదా అనే విధంగా తయారైందని రైతులకు ఇంతవరకు ఏ లాంటి మేలు చేసే పని చేయలేదని వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిందన్నారు. ఇక 2024 ఎన్నికలలో వైసీపీ కి వ్యతిరేఖంగా ఓటు వేసి టీడీపీని గెలిపించాలరని కోరారు. నిత్యవసర వస్తువులు పెట్రోల్, డీజిల్, ధరలు పెంచడమే గాక కరెంట్ బిల్లులు, బస్‌చార్జీలు పెంచడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదిర్శ తిరుపతయ్యనాయుడు, నూరఅహ్మద్. కులుమాల రాముడు, భారతం రహంతుల్లా, తిప్పనూరు రాఘవేంద్ర, ఎర్రబాడు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, చిన్ననేలటూరు నాగన్న, రమేష్‌నాయుడు, ఫకృద్దిన్, శ్రీనివాసులు, కొత్తింటి ఫకృద్దిన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు ష్యూరిటి- టీజి భరత్



**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మారుతుందని చంద్రబాబు నాయుడు ష్యూరిటి ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజి భరత్ అన్నారు. నగరంలోని వన్‌టౌన్ పరిధిలో ఆయన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశారు. టిడిపి మేనిఫెస్టో వివరించి చెప్పారు. పేద ప్రజల బతుకులు మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో తెలుగుదేశంపార్టీ గెలవాలన్నారు. చంద్రబాబు వస్తే ప్రజల భవిష్యత్తు బాగుటుందని రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రజలను అదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, టిడిపి నేతలు రమేష్, మల్లి, వెంకటేశ్వర్లు, మంజు, లక్ష్మీనారాయణ, జుబెయిర్, ఆశోక్, అభిలాష్, సురేష్, హరి, శ్రీకాంత్, యల్లయ్య, శ్రీదేవి, నాగార్జున, శంకర్, శాంతి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ పతనం తప్పదు'

– భవిష్యత్తుకు గ్యారంటీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



**మదనంతపురం(కొలిమిగుండ్ల), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ పతనం తప్పదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పెర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని చింతలాయపల్లె మజారా గ్రామమైన మదనంతపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతుల నడ్డి విరుస్తోందని ఆరోపించారు. గత నాలుగేళ్లలో 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అమ్మకు వందనం ద్వారా చదువుకునే ప్రతి పిల్ల వాడికి రూ.18వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు, 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు ప్రతి ఏడాది రూ.18వేలు ఇవ్వన్నుట్లు తెలిపారు. వీటితో పాటు గంతంలో అందించిన సంక్షేమ పథకాలు, పండుల కానుకలు అందిస్తామన్నారు. వైసీపీ పాలన నుండి విముక్తి కటిగితేనే రాష్ట్రం బాగుపడుతుందని బీసీ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి, విఅర్ లక్ష్మీరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు పెట్నికోట హుశేనిరెడ్డి, అంబటి జయలక్ష్మీరెడ్డి, మదనంతపురం గ్రామ నాయకులు నంద్యాల ప్రసాదు, మల్లేశ్వరరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి తదితులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మేల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** గూడూరు మండలం మునగాల గ్రామంలో రూ.21,80వేలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం కోడుమూరు ఎమ్మేల్యే డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. అదే విధంగా గూడూరులో రూ.55లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్‌ను కూడా ఎమ్మేల్యే ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాలకు వచ్చిన ఎమ్మేల్యేకు గూడూరు వైసీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మేల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేసిందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు సాగు చేసుకునేందుకు ముందుగా వారు సాగు చేసుకునే విత్తనాలను ముందుగా అ గ్రిటెస్ట్‌ల దగ్గర పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక రైతును ఆదుకోవాలనే లక్ష్యం వైకాపా ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు తాహాశీల్దార్ వెంకటరమణ, ఎంపిడివో మాధవీలత, నగర పంచాయితీ వైస్ చైర్మన్లు అస్లాం, లక్ష్మన్న, మునగాల సర్పంచ్ గోపాల్, ఎంపీపీ సునీతమ్మ, కౌన్సిలర్లు ఖలీల్, మద్దిలేటి, టీచర్ కిశోర్, వైకాపా నాయకులు మహేశ్వరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటిమునగాల, కెడిసిసి డైరెక్టర్లు సత్యాలు, పత్తిరంగడు, పెంచికలపాడు మక్బుల్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా కెడిసిసి బ్యాంకులు

–కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయమనోహారి



**నందికొట్కూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా కెడిసిసి బ్యాంకులు ప్రజలకు, రైతులకు సేవలు అంధిస్తున్నాయని, ఋణాలను తీసుకొని సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లిస్తే కెడిసిసి బ్యాంకులు ఇంకా అభివృద్ధి చెందుతాయని ఉమ్మడి కర్నూలు జిల్లా సహాకార బ్యాంక్ చైర్మన్ విజయమనోహారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కెడిసిసి బ్యాంక్ ఆవరణంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ సరోజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ 46 మంది కౌలు రైతులకు రూ. 29,79,000,లు పొదుపు స్వయం సహాయక సంఘం 30 మంది సభ్యులకు రూ.18లక్షల చెక్కును అందజేశారు. అలాగే రైతు నేస్తం, రాజన్న చేయూత, పంటఋణాలు, కర్షక జ్యోతి, జెయల్‌జి గ్రూపులకు ఋణాలు మంజూరు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు రైతుల రుణాలకే పరిమితం కాకుండా సహాకార బ్యాంకులు మహిళలను ఆర్థికాభివృద్ధి చేసేందుకు పొదుపు గ్రూపులకు తక్కువ వడ్డీతో ఋణలు అందజేస్తున్నామని చైర్మన్ తెలిపారు. కెడిసిసి బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.రామాంజనేయులు మాట్లాడుతు జిల్లా ఈ నెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సహాకార బ్యాంకుల్లో ఉపాధ్యాయులకు 50శాతం సబ్సిడితో లాకర్ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ జి.యం.విజయకుమార్, డిజియం ఉమామహేశ్వర్‌రెడ్డి, బ్రాంచి లైజనింగ్ ఆఫీసర్ అపర్ణ, ఆప్కాబ్ ఎజియం నహిదాసుల్తానా, బ్యాంక్ మేనేజర్ ఎం.రత్నమ్మ, అసిస్టెంట్ మేనేజర్లు శిరీషా, స్పందన, సూపర్‌వైజర్ చక్రపాణిరెడ్డి, నందికొట్కూరు, మిడుతూరు, 80బన్నూరు, పీరుసాహెబ్‌పేట, పగిడ్యాల సహాకార సంఘ చైర్మన్లు, సి.ఇ.ఓ.లు, బ్యాంక్ సిబ్బంది, రైతులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## ఇసుక వాగు బ్రిడ్జి నిర్మాణం.. శిలాపలకానికే పరిమితం



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 1, ప్రభాతవార్త :** కర్నూల్ గుంటూరు రహదారినుండి పారుమంచాల రహదారిలో 6/4 కిలో మీటర్ల వద్ద ఇసుక వాగుపై హైలేవెల్ బ్రిడ్జి యండిఆర్ ప్లాన్ నిధులు రూ 5 కోట్లతో వ్యయంతో నిర్మాణం పనులు చేసేందుకు నెల రోజుల క్రితం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, కలెక్టర్ మనిజీర్ జిలాని సామున్, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎంఎల్ఎ ఆర్థర్, ఎమ్మెల్సీ ఇసాక్ భాష, శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిలు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. టిటిడి ఈఓ ధరా ్మరెడ్డి ఒత్తిడి మేరకు స్పందించిన ప్రభుత్వం ఇసుకవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో గ్రామ ప్రజల ఏళ్ల నాటి నిరీక్షణ ఫలించిందని అనుకున్నారు. వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసే సమయంలో కాంట్రాక్టర్ బ్రిడ్జి పనులు మూడు నెలలకే పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు నీటిమూటలుగానే మిగిలిపోయాయని గ్రామస్థులు అంటున్నారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకుండా పత్తాలేకుండా పోయాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షం కురిసిందంటే రాకపోకలు నిలిచిపోయి పనులు వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బ్రిడ్డి నిర్మాణం పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

:- టిడిపి మాజీ ఇంచార్ జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని మండగిరి గ్రామపంచాయతీ 2లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల ముంగిట ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. 2024ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే లక్ష్యంతో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో గ్రామ పంచాయతీ నందు ప్రచారం నిర్వహించి వైఎస్ జగన్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగడతూ అధికారంలోకి వస్తే ఎలాంటి కార్యక్రమాలు చేపడతామో ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా టిడిపి మినీ మేనిఫెస్టోలో ఆరు కీలక పథకాలను వెల్లడించిందని ఇందులో భాగంగా నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు టిడిపి పెద్దపీఠ వేసిందన్నారు. తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డెమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, వెంకట్రామన్‌గౌడ్, సాదిక్ వలి, టిడిపి జిల్లా తెలుగు యువత నాయకుడు గుడిసె రామకృష్ణ, ధణాపురం నాగిరెడ్డి, గిరిధర్, బాబురావు, రాఘవ, జమ్మన్న, నాగేంద్ర, భరత్, వీరేష్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.